

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 26 జూన్ 2024 11పేజీలు






## చెల్పూర్‌లో

# టెన్షన్.. టెన్షన్

- హనుమాన్ గుడి వద్ద భారీగా పోలీసుల బందోబస్తు
- కౌశిక్ రెడ్డి, ప్రణవ్ బాబుల గృహనిర్బంధం
- కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జి

**సూర్య, హుజురాబాద్**

బూడిద రవాణాపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై చేసిన అవినీతి ఆరోపణలు చిలికి చిలికి గాలి వానలా ఒకరిపై ఒకరు సవాళ్లు... ప్రతి సవాళ్లు విసిరే పరిస్థితి రావడంతో మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చేసిన అవినీతి ఆరోపణల వ్యవహారం చెల్పూర్ ఆంజనేయస్వామి గుడికి చేరడంతో చెల్పూర్ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరు పార్టీల నాయకులు సవాళ్లు.... ప్రతి సవాళ్లు.... విసురుకోవడంతో జవాబు చెప్పడానికి కాంగ్రెస్ సిద్ధపడడం, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైతం తాను జవాబు చెప్పడానికి సవాల్ ను స్వీకరిస్తున్నానని చెప్పడంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చెల్పూర్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద 144వ సెక్షన్ విధించి (మిగతా 2లో)





## రైతుల అభిప్రాయం మేరకే

# రైతు భరోసా అందిస్తాం

- వారి సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

**సూర్య తిమ్మాపూర్**

2లో..



## నత్తనడకన

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ...!

- పాత వంతెన కూల్చి ఏడాది గడిచిన పనులలో జాప్యం..
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులలో అలసత్వం...!
- వర్షాకాలం సమీపిస్తున్న వేళ.. బ్రిడ్జి నిర్మాణమయ్యేనా...!

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట– లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి.గత ప్రభుత్వం మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.10.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 30 సంవత్సరాల క్రితం నిర్మించిన లో లెవెల్ వంతెనదాదాపు ఏడాది క్రితం కూల్చి దాని నుండి తీసిన లక్షలు విలువ చేసే (మిగతా 2లో)





## మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను

# పరిశుభ్రంగా ఉంచాలి

2లో..

- గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య -కోరుట్ల**



# విద్యా ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు

## - ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య - సుల్తానాబాద్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళ వారం సుల్తానాబాద్ (మిగతా 2లో)





# చెల్పూర్‌లో టెన్షన్.... టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

భారీ బందోబస్తు హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. హుజురాబాద్ డివిజన్ లోని పోలీసులతో పాటు సిఆర్పీఎఫ్ జవాన్లు సైతం బందోబస్తులో పాల్గొన్నారు. కాగా సోమవారం రాత్రి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి, బ్లాక్ మెలర్ కౌశిక్ రెడ్డి అంటూ పలు రకాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల తో రెండు పార్టీల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉండడంతో వాటిని తొలగించారు. చెల్పూర్ ఆంజనేయస్వామి గుడికి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని ప్రణవ్ బాబు పిలుపునివ్వడంతో నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు ఇచ్చిన సవాళ్లు స్వీకరిస్తున్నానని, తాను సైతం ఆంజనేయస్వామి గుడికి వచ్చి ప్రమాణం చేస్తానని అంగీకరించడంతో రెండు పార్టీల నాయకులు వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని, ఘర్షణలు జరిగే అవకాశం ఉంటుందని భావించిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గృహ నిర్బంధం.....**

కాంగ్రెస్ సవాళ్లు స్వీకరిస్తూ జవాబు చెప్పడానికి హైదరాబాద్ నుండి హుజురాబాద్ కు వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని మొలంగూరు వద్ద పోలీసులు అడ్డగించి వీణవంకలోని ఆయన నివాసంలో గృహ నిర్బంధంలో ఉంచారు.

**సింగపూర్ లో ప్రణవ్ బాబు గృహ నిర్బంధం....**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అవినీతి నిరూపిస్తానని సవాలు విసిరిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబును పోలీసులు హుజురాబాద్ మండలం సింగపూర్ లోని ఆయన స్వగృహంలో అడ్డుకొని గృహ నిర్బంధంలో ఉంచారు.

**చెల్పూర్ లో ఉద్రిక్తత.... పోలీసుల లాఠీచార్జి.....**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఇరు పార్టీల నాయకులు వస్తారని సమాచారం మేరకు పోలీసులు గట్టి బందోబస్తు చేశారు. అయినప్పటికీ ఇరు పార్టీల కు చెందిన కార్యకర్తలు, నాయకులు రావడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను దేవాలయం వద్దకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ దేవాలయం వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను వెళ్లిపోవాలని చెప్పుడగా పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తోపులాట జరిగిన సందర్భంగా పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారు. ఈ సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. పోలీసుల దౌర్జన్యం నశించాలి అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసులు సంయమనంతో కార్యకర్తలను ఆ ప్రాంతాల నుండి పంపించి వేశారు.

**తడి బట్టలతో ప్రమాణం చేసిన కౌశిక్ రెడ్డి....**

సవాళ్లు స్వీకరించి జవాబు చెప్పడానికి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేయడంతో ఇంటిలోనే తడి బట్టలతో దేవుని పటం ముందు ప్రమాణం చేశారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, తాను నమ్మిన వెంకటేశ్వర స్వామి పై ప్రమాణం చేస్తున్నానని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి హైదరాబాద్ లోని ఆలయం వద్దకు రావాలని కోరారు.

**కౌశిక్ రెడ్డి ఎపిసోడ్ ముగిసింది....**

**అభివృద్ధి పైన దృష్టి.....**

మంత్రి పొన్నంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలు సవాళ్లు.... ప్రతి సవాళ్ల తర్వాత ఆధారాలు చూపని కౌశిక్ రెడ్డి వ్యవహారం పై అందరూ నవ్వుకుంటున్నారని, ఇకపై ఆ విషయం చర్చ అనవసరమని, ఇప్పటి నుండి అభివృద్ధిపై దృష్టి పెడతానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు తెలిపారు.

# రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా అందిస్తాం

**సూర్య తిమ్మాపూర్**

రైతుల సూచనలను పరిగణనలోకి తీసుకొని, వారి అభిప్రాయం మేరకే రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి చారు. మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా పథకంపై రైతుల నుంచి అభి ప్రాయాలను సేకరించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు, రైతు సంఘాలు, ప్రతినిధులు అందరితో చర్చించే రైతు భరోసాను అర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతానికి దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ ను రైతులు నమ్మవద్దని సూచించారు. అందరితో చర్చించి మంత్రివర్గ ఉపసంఘానికి రైతు భరోసా పథకం అమలుపై నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులు రాతపూర్వకంగా కూడా అభిప్రాయాలు చెప్పవచ్చని తెలిపారు. అభిప్రాయ సేకరణ వల్ల ఈసారి రైతు భరోసా కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కష్టమైన రైతులకు రెండు లక్షల రుణ రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధును ఇష్టారంగా అమలు చేసిందని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా నేతలు, పడవు బడ్డ భూములు, గ్రామాల్లో భూమి ఉండి హైదరాబాద్ లో నివసించే వారికి సైతం పెట్టుబడి సాయం అందించిందని పేర్కొన్నారు. మా ప్రభుత్వం రైతు భరోసా దుర్వినియోగం కాకుండా అసలైన రైతుకు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చత్రు నాయక్, ఏడిఏ అంజని, తిమ్మాపూర్ తహసిల్దార్ కనుకయ్య, ఏవో సురేందర్ రెడ్డి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి..**

**మోరపెల్లి రమణారెడ్డి రైతు, మొగిలిపాలెం**

పది ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులందరికీ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని మొగిలిపాలెం గ్రామానికి చెందిన మోరపల్లి రమణారెడ్డి అనే రైతు కోరారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు అందించిన తీరు లాగా కాకుండా నిజమైన రైతులకు న్యాయం జరిగేలా పెట్టుబడి సాయం అందించాలని పేర్కొన్నారు. పంటల సాగుకు ఉపయోగపడేలా ఎప్పటికప్పుడు సీజన్ ముందు 7500 రైతు భరోసా అందించాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఐటీతో సంబంధం లేకుండా రైతులందరికీ పెట్టుబడి సాయం అందించాలని సూచించారు. రైతులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నదని తెలిపారు.

# మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని అలాగేగ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, పైడి మడుగు, కోరుట్ల పట్టణంలో గ్రామ పంచాయతీలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ సరఫరా అవుతున్నాయా లేదా అని సర్వే ద్వారా తెలుసుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మాదాపూర్ లో విఘ్నేశ్వర రైస్ మిల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. కోరుట్ల పట్టణంలోని సివిల్ సప్లై ఆధ్వర్యంలో ఉన్న మండల స్థాయి గోదాంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ప్రకాశం రోడ్డులో గల ముంపు ప్రాంతాలలో గల కంచెర కుంట చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్లకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు సరైన వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయా, సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన దయా లసిస్ సెంటర్ ను, నిర్మాణంలో ఉన్న హాస్పిటల్ కొత్త బిల్డింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ సంపత్ రావు, కోరుట్ల ఆర్. డి. ఓ. ఆనంద్ కుమార్, సివిల్ సప్లై సంబంధిత అధికారులు, కోరుట్ల తాసిల్దార్ కిషన్ కిషన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఎంపీడీవో రామకృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది, వైద్య సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ...!

(మొదటి పేజీ తరువాయి)

సలకాను బహిరంగంగా స్థానిక నాయకులు అధికారులు కుమ్మక్కై అమ్ముకున్నారని విమర్శలు ఉన్నాయి.వర్షాకాలం సమీపిస్తుండడంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఏడాది గడుస్తున్న నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. కనీసం పిల్లర్లు కూడా వేయలేదు. బ్రిడ్జి నిర్మాణ టెండర్ దక్కించుకున్న సదరు కంపెనీ కాంట్రాక్టర్ పనులు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. దీంతో బ్రిడ్జి నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉంది. బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నందున రాకపోకలు సాఫీగా జరిగేందుకు పక్కనే తాత్కాలిక రోడ్డు నిర్మించారు. గతంలో భారీ వర్షాలతో ఎగువ మానేరు ఉప్పొంగి లో లెవెల్ వంతెన మీద నుండి ఆర్టీసీ బస్సు కొట్టుకపోయిన దాఖలాలు ఉన్నాయి. వర్షాకాలం సమీపిస్తుండడంతో ఎగువ మానేరు ఉప్పొంగితే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. కామారెడ్డి -సిద్దిపేట,దుబ్బాక కు ప్రధాన రోడ్డు మార్గం కావడంతో వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. సమీపంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ ఉన్నందున నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉంటాయి. వర్షాలు పడి ఎగువ మానేరు ఉప్పొంగితే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో జాప్యం....**



మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులలో జాప్యం జరుగు తుంది. నాణ్యమైన పాత లోలేవల్ వంతెనను తొలగించి ఏడాది గడుస్తు న్నా కొత్త వంతెన నిర్మాణ పనులు జరగడం లేదు.ఎక్కడ కూడా పాత వంతెనలను తొలగించలేదు. హై లెవెల్ వంతెన నిర్మాణ పనులలో జాప్యం తగదు. బ్రిడ్జి నిర్మాణం తొందరగా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

- దోసల చంద్రం, ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు, గంభీరావుపేట.

**హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తొందరగా చేపట్టండి...**



వర్షాకాలం సమీపిస్తున్న వేళ మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలి.. పాత లోలేవలు వంతెన తొలగించి ఏడాది గడుస్తున్న ఇంతవరకు పిల్లర్లు కూడా వేయలేకపోవడం సిగ్గుచేటు. ప్రయాణికుల దృష్ట్యా పనులవేగం పెంచాలి.. భారీ వర్షాలు కురిస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

-గంట అశోక్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు. గంభీరావుపేట..

# విద్యా ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఐతరాజ్ పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గర్జెపల్లి, పూసాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నర్సయ్యపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూసాల లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు షెడ్యూల్ ప్రకారం బాలామృతం, కోడిగుడ్లు, పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు కూడా ఏక రూప దుస్తులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని , పిల్లలకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రాథమిక విద్యార్థులకు పూర్తిస్థాయిలో రాయడం, చదవడం, ఇంగ్లీష్,బేసిక్ మ్యాథ్స్ పై సంపూర్ణ పట్టు ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి సురేందర్, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్, ఎంపి పిఆర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా భారత్ సురక్ష సమితి నాయకుల నిరసన

**సూర్య జగిత్యాల**

మాజీ ప్రధాని ఇందరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా భారత్ సురక్ష సమితి నాయకులు నల్ల బడ్జీలతో నిరసన తెలిపారు. మంగళవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా దగ్గర నిరసన ప్రదర్శన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో చీకటి రోజు1975 జూన్ 25న అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడం కోసం ఎమర్జెన్సీ విధించిందన్నారు. దేశ వ్యాప్తంగా పత్రిక స్వేచ్ఛను,వాక్ స్వాతంత్ర్యాన్ని హరించిన రోజు దేశవ్యాప్తంగా నిరశన తెలిచేసిన



నాయకులను స్వర్గీయ వాజపేయ్,అధ్వాని ,మురళి మనోహర్ జోషి ,మొరార్జీ దేశాయి,జయప్రకాశ్ నారాయణ అనేక మంది నాయకులను అరెస్ట్ చేసి జైలులో పెట్టారన్నారు. ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాకార్యదర్శి అక్కినపెళ్ళి కాశీనాథ%శీ%, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారేందులా శ్రీనివాస్, మ్యన సుధాకర్ , గడసు భూమయ్య, బషెట్టు ప్రభాకర్, కొత్తకొండ బాలయ్య, గంగ్ర ప్రవీణ్ రావు, కుంటాల కిషన్, బొంధుకురి శ్రీనివాస్, చిట్నే పురుషోత్తం రావు, కొండు శ్రీనివాస్ రావు, సిరిపురం గంగారాం, గుండెటి మహేష్, ఎడమల వెంకట్ రెడ్డి, రాజీ రెడ్డి, రామచంద్రం, గంగ్ర ప్రసాద్ రావు, కట్ట విజయ్, మమిడాల రాములు, కస్తూరి రాజు, గజోజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ చట్టాలపై న్యాయవాదులకు శిక్షణ

**సూర్య- కోరుట్ల**



భారత ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన క్రిమినల్ చట్టాలు 2024 జులై 1 నుండి అమలులోకి వస్తున్న నూతన క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత ,భారతీయ నాగరికత సురక్ష, సంహిత భారతీయ సాక్షా ఆదియానం చట్టాలపై తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ హైదరాబాదులో నిర్వహించిన చట్టాలపై శిక్షణ ఈ అవగాహన కార్యక్రమానికి కోరుట్ల కోర్టు నుండి ఎంపికైన సీనియర్ న్యాయవాదులు కడకుంట్ల సదాశివరాజు, గోనే సదానందునేత ,కటకం రాజేంద్రప్రసాద్ ,ఆడిపు వినోద్, బత్తుల రాజప్రసాద్ పాల్గొని శిక్షణ పొందినట్లు వారు తెలిపారు. ఇట్టి శిక్షణ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తులు మంగ రాజేందర్ ఎన్ వెంకట్రావు, వెంకటేష్ పాల్గొని నూతన చట్టాలపై రాష్ట్రవ్యాప్తంగా హాజరైన న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత ,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్స్ స్థానంలో భారతీయ నాగరిక సురక్ష ,సంహిత ఇండియన్ ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్షా అభియాన్ ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు. ఈ చట్టాలు జులై 1 నుండి అమలులోకి వస్తాయని భారతీయులు అందరూ ఇట్టి చట్టాలపై అవగాహన పొందాలని వారు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి విజయ సీన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ మంగ రాజేందర్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి ఆర్గనైజర్ తిరుపతి కాసుకంటి లక్ష్మణ్ కుమారులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

**సూర్య -కోరుట్ల**



కార్మికుల సమస్యలను పరిష్కరి ంచాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అమలు కోరుకుంటున్నారని కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భూమేశ్వర్, ఎన్ గంగాధర్, ఎస్ గంగాధర్ ,రహీం ,ఎండి కలీం తో పాటు కోరుట్ల, పైడిమడుగు, కథలాపూర్, మేడిపల్లి ,మెట్పల్లి మండలాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ల పట్టివేత...

**సూర్య మెట్‌పల్లి:-**



మండలంలోని రామలచ్చక్క పేట నుండి సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్ లను జగ్గాసాగర్ ఎక్స్ రోడ్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై డీఎస్పీ విచారణ...

**సూర్య మెట్‌పల్లి:-**



ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, చిటింగ్ కేసు లో డీఎస్పీ ఉమామహేశ్వర రావు మంగళవారం విచారణ చేపట్టారు. పట్టణంలోని దుబ్బవాడకు చెందిన కుంబాల గణేష్ అనే వ్యక్తి కి ఇబ్రహీంపట్నం మండలం వేములకూర్తి గ్రామంలో ఉన్న తనకు సంబంధించిన భూమి విషయంలో ఉన్న వివాదాన్ని పరిష్కరిస్తామని, తమకు రాజకీయ నాయకుల పలుకుబడి ఉన్నదని చెప్పి డబ్బులు తీసుకున్న పట్టణానికి చెందిన ఎండీ హకీమ్, నరేష్, సద్దాం,మనోజ్, మారుతి లు భూమి వివాదం పరిష్కారం చేయకపోవడంతో ఈ నెల 24 వ తేదీన వాళ్లవద్దకు గణేష్ అతని భార్య సుమలత లు డబ్బులు అడిగేందుకు వెళ్ళగా కులం పేరుతో దూషించినట్లు పిర్యాదు చేయగా కేసు నమోదు కాగా డీఎస్పీ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టాడు. ఆయన వెంట ఎస్సై చిరంజీవి ఉన్నారు.

## పెద్ద చెరువు తూములు మరమ్మత్తు చేయాలి ..

**సూర్య మెట్‌పల్లి:-**

మండలంలోని వెల్లుల్ల పెద్ద చెరువు తూములు మరమ్మత్తు లు చేయాలని గంగపుత్ర సంఘం మండల అధ్యక్షుడు కంతి హరికుమార్ ఒక ప్రకటనలో కోరారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వెల్లుల్ల పెద్ద చెరువు క్రింద 12 వందల ఎకరాల భూమి సంఘవుతుందని తూములు మరమ్మత్తు లు చేయకపోవడం వలన వర్షాకాలంలో వరద నీటితో నిండి మత్తడికి క్రింద ఉన్న భూములు కోతకు గురవుతున్నాయని తూములకు మరమత్తులు చేపట్టాలని కోరారు.

## ప్రైవేటు వైద్య సిబ్బందికి అవగాహన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు,100 రోజుల స్పెషల్ ఎవర్నెస్ క్యాంపెయిన్ లో భాగంగా జగిత్యాలలోని అరుణ నర్సింగ్ హోమ్ లో, కనెక్ట్ డయాగ్నస్ సెంటర్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ గురించి వివరించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వారికి తెలిపారు. ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అందించే సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా .ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, డా .ఎల్లాల అరుణ,డా. విజయరామ్ రెడ్డి, ఫణి భూషణ్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం టీమ్ కె ఆశ్విని , డిస్టిక్ కో ఆర్డినేటర్ గౌతమి , స్వప్న జెండర్ స్పెషలిస్ట్, హేమాశ్రీ స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ పాల్గొన్నారు.



## మహానంది జాతీయ పురస్కారానికి మల్లేష్ యాదవ్ ఎంపిక

**సూర్య మల్లాపూర్**



తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని భారతరత్న పివి నరసింహారావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహానంది జాతీయ పురస్కారాలకు జగిత్యాల జిల్లా రేగుంట గ్రామానికి చెందిన గనవేని మల్లేష్ యాదవ్ ను తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివిధ హోదాల్లో సామజిక సేవా, యూత్ డెవలప్మెంట్ లో పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సందర్భంగా మల్లేష్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు. త్వరలో జాతీయ పురాష్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేగుంట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం

**సూర్య,కోరుట్ల టౌన్**



పట్టణంలోని నక్కలగుట్ట ప్రాంతం లో క్షయ వ్యాధి నిర్ధారణ పరిక్షలు మంగళవారం నిర్వహించారు. ఆ ప్రాంతానికి చెందిన టిబి వ్యాధి లక్షణాలు గల వారు పరీక్షలు చేయించుకున్నారు. దింతో పాటు క్షయ వాదీ లక్షణాల పై అవగాహన కల్పిస్తూ అతి వేగంగా వ్యాపించే వ్యాధుల్లో క్షయ వ్యాధి కూడా ప్రమాదకరమైనదని, ఈ వ్యాధి సోకిన వారికి ఆకలి లేక పోవడం, 2వారాలకు మించి దగ్గు ఉండటం, బరువు తగ్గడం ముఖ్య లక్షణాలు అని, ఇట్టి క్షయ వ్యాధి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఉచిత పరీక్షలు, ఉచితంగా మందులు అందజేయబడుతాయని జిల్లా పీపీఎం కట్ట హరీష్ తెలిపారు. ఈ వ్యాధి సోకినవారు తగిన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైసర్ లు ఇమ్రాన్, మల్లికార్జున్, రియాజ్, ఆంజనేయులు ఏ ఎన్ ఎం లు సౌజన్య, రజిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని, మెట్ల చిట్టాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల, పట్టణం లోని బాలుర పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు చేస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. తరగతులు ఎలా నిర్వహిస్తున్నారు అని అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై విద్యార్థులను ఆరా తీశారు. ఆయన వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి, జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీల సెలెక్షన్స్

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో లో జిల్లా స్తాయి పోటీలలో పాల్గొనేందుకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల సెలెక్షన్స్ మంగళవారం ముగిశాయనీ ఎంఈఓ భీమయ్య తెలిపారు. క్రీడా పాఠశాలల సెలక్షన్స్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మట్లాడుతూ దాదాపు గా మండలం నుండీ అన్ని పాఠశాల ల నుండి 20 మంది బాలికలు 30 మంది బాలురు పాల్గొన్నారు. వీరిలో తొమ్మిది ఈవెంట్స్ లో బెస్ట్ పెర్ఫార్మన్స్ చేసిన వారిని లో నుండి పదిమంది అమ్మాయిలు పదిమంది అబ్బాయిలు ను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందనీ వీరంతా ఈనెల చివరిలో జరిగే జిల్లాస్థాయి ఎంపికల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడల సెలక్షన్స్ లో పిడి లక్ష్మణ్,పిడి మంజుల,ధరణి, పి ఈ టి మహేష్, పి ఈ టి నరేష్, ఉపాధ్యాయురాలు రజిత ,స్వరూప, ఉపాద్యాయులు పాల్గొన్నారు.





సూర్య
శ్రీకి దినపత్రిక
www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 26 జూన్ 2024




# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన రామగుండం పోలీస్ బాస్

## -ఇకపై మారుమూల గ్రామాల్లో "పోలీస్ నైట్ హాల్ట్" -నిషిద్ధ సంస్థలకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దు

## -రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని మారుమూల గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించేందుకు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారు. ప్రజల రక్షణ, భద్రత విషయంలో నిత్యం కొత్త ఆలోచనలు చేస్తూ.. వాటికి రూపం ఇస్తున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాాస్ సేవలు తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేసేలా ఉన్నా యి. చట్టపరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోలీసులు ప్రజల కోసమే ఉన్నారనే విశ్వాసం, నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శ్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించేందుకే 'పోలీస్ నైట్ హాల్ట్' కార్యక్రమానికి శ్రీకరం చుట్టినట్లు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి రామగుండం కమిషనరేట్ పరిధిలోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అస్నాద్ గ్రామంలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ నేరుగా ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజలకు వివరిస్తూ వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నారనే వాస్తవ విషయాన్ని ప్రజలకు తెలిసేందుకు నైట్ హాల్ట్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, గ్రామాలలో పోలీస్ నైట్ హాల్ట్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను సంబంధిత ఆయా శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందని వివరించారు. సమస్యలు పరిష్కారం కావడం ద్వారా గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని, అంతేకాకుండా అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కూడా కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు, శాంతి భద్రతల సమస్యలు, ఇతరాత్ర సమస్యలు తెలుసుకున్న తనకు మారుమూల గ్రామాల ప్రజలకు పూర్తి స్థాయిలో పోలీసు సేవలు అందితే ఆ ప్రాంతాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తారనే నమ్మకం తనకు ఉందని అన్నారు. గ్రామాల్లో ఎవరు కూడా ఘర్షణ పడకూడదని, గొడవలు జరిగే పరిస్థితి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన దిశగా పయనించాలని చెప్పుకొ చ్చారు. రైతులు నకిలీ విత్తనాల బారినపడి మోస పోవద్దని కోరారు. గంజాయి, గుడుంబా రవాణా, అమ్మకాలు, పేకాట ఆడడం నేరం అనే విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వాటిని ఉపేక్షించవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత ను సీపీ వివరించారు. గ్రామాల్లోకి ఎవరైనా అనువజానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అనుమానితులకు, నిషిద్ధ సంస్థలకు, మావోయిస్టులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎన్ఐబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా పాఠశాల ఎంపికలో ఎస్సీ కాలనీ విద్యార్థిని ప్రతిభ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని చెప్యాల రాజకుమారి క్రీడా పాఠశాల ప్రవేశం కోసం మండల స్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయింది. మండల విద్యాశాఖాధికారి టి. సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పీఈటీలు కుమారస్వామి, దుర్గాప్రసాద్, ఈర్ల నరేష్, నజీమ్ లు ఏడు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చెప్యాల రాజకుమారి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన రాజకుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య, ఉపాధ్యాయినులు విజయలక్ష్మి, సమత, భారతి లు అభినందించారు. ఈ సందర్భంగా ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లలు చదువుతోపాటు ఆట పాటల్లో రాణిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులను కోరారు.

### ఎల్లమ్మ బోనాలలో పాల్గొన్న ఎంపీపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్, సింగిరెడ్డిపల్లి జల్లారం సొసైటీ ల ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య బోనాలలో జాతరలో పాల్గొని, బోనం ఎత్తుకున్నారు. గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### విదేశీ విద్య పథకం లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలి

**సూర్య, సెంటినరీ కాల**



బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా ఎంపికైన విదేశీ విద్య పథకం లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అర్హులైన వారికి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి వివేకానంద ఓవర్సీస్ పథకం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారని, ఈ పథకం ద్వారా 300 మందికి పైగా విద్యార్థులకు వారి అర్హతలను పరిశీలించి సాంక్షన్ లెటర్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంతలోనే ప్రభుత్వం మార్పు, ఎన్నికల కోడ్ రావడం, ఇత్యాది కారణాలవల్ల ఆ అమౌంటు లబ్ధిదారులకు చేరడం ఆలస్యమవుతుందన్నారు. ఇప్పటికే విదేశీ యూనివర్సిటీలో సీట్లు పొంది ఈ డబ్బు అందుతుందని నమ్మకంతో అప్పు చేసి విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యలో జాయిన్ అవ్వడం జరిగిందని, నెలలు గడిచిన కొద్దీ తెచ్చిన అప్పులకు వడ్డీ భారం ఎక్కువవుతుందని మరియు సాంక్షన్ లెటర్ వచ్చిన, ఎప్పుడు అమౌంట్ రిలీజ్ అవుతుందో తెలియని అయోమయ స్థితిలో తల్లిదండ్రులు చాలా ఆందోళనలో ఉన్నారన్నారు. చిన్నాచితక పనులు చేసుకుంటూ భారంగా జీవనం గడిపే పేద బ్రాహ్మణుల పిల్లలు విదేశాల్లో చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఆలోచనతో శక్తికి మించిన అప్పులు చేసి మరీ ఉన్నత చదువులకు పంపించారని అన్నారు. ఇంత మంది తల్లిదండ్రుల మనోవేదనను సహృదయంతో అర్థం చేసుకొని ముఖ్యమంత్రి ఈ సమస్య పరిష్కరించాలని, కన్నీళ్ళతో వేడుకుంటూ, వీలైనంత త్వరగా నిధులు విడుదలకు కృషి చేస్తే ఇంతమంది బ్రాహ్మణుల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపిన వారవుతారని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు, రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయసారథి విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు నమిలికొండ కిరణ్, విష్ణు దాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

### మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ప్లేస్మెంట్ డ్రైవ్.

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఫాక్సకాన్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో 200 పైగా విద్యార్థులు పాల్గొనగా ఇందులో 40 మంది సెలెక్ట్ అయ్యారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యుత్తమైన విద్యను గత 25 సంవత్సరాల నుండి అందిస్తున్నామని దానికి ఫలితంగా ప్రతి ఏటా క్యాంపస్ ప్లేస్మెంట్ లో తమ కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించడం పట్ల ఆనందంగా ఉందని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ.నవత మాట్లాడుతూ ప్రత్యేకంగా ఫాక్సకన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి ఏటా ప్లేస్మెంట్ డ్రైవ్ లు నిర్వహిస్తూ అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా మార్చడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్ ఆఫీసర్ పి పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కే. వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉపేందర్, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

### గీత కార్మికునికి గాయాలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని చికురాయి గ్రామానికి చెందిన ఏగోలపు కొమురయ్య గౌడ్ తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాళ్ళు జారీ కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య - సుల్తానాబాద్**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాల గురించి ఆరా తీసిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న టిఎం 33, పిఓబి వివిధ దరఖాస్తులను రెండు రోజులలో పూర్తి చేయాలని తహశీల్దార్ కు సూచించారు. మండలంలో సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు సర్వే ను వారం రోజుల లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సర్వేయర్ ను ఆదేశించారు.

### సింగరేణి భూసేకరణ, ఆర్&ఆర్ పై అడిషనల్ కలెక్టర్ సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం సింగరేణి భూసేకరణ ఆర్%డ%ఆర్ సమస్యలపై సమావేశం జరిగింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆధ్వర్యంలో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ అంశాలపై చర్చించారు. సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకర రావు, ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ హాజరయ్యారు.ఏరియాలోని ఆర్.జి.ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2 విస్తరణకు సంబంధించి భూసేకరణ, ఆర్%డ%ఆర్ ప్రస్తుత పరిస్థితులను వివరించారు. వీలైనంత తొందరగా లద్నాపూర్, తుర్కపల్లి గ్రామాల భూనిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సింగరేణి భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ ఈ.మల్లయ్య, ఏరియాలోని సీనియర్ ఎస్టేట్స్ అధికారి కనవెన.ఐలయ్య పాల్గొన్నారు.



# భారత దేశంలో చీకటి అధ్యాయం " ఎమర్జెన్సీ "

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూపౌరుల కనీస హక్కులను కూడా కాలరాస్తూ నాటి ప్రధాని ఇందిరా గాంధీ,1975 జూన్ 25 సాయంత్రం దేశంలో ఎమెర్జెన్సీ విధించిందని, ఇది ఒక చీకటి అధ్యాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఎమర్జెన్సీ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని శుభ మంగళ గార్డెన్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులకు సన్మానాన్ని చేపట్టి సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశ ప్రజలంతా నివ్వరపోయేలా, ప్రజాస్వామ్యాన్ని ఇందిరాగాంధీ లాంటినిరంకుశురాలు ఖునీ చేసిందన్నారు. ప్రధాని హెూదాలో నాడు ఇందిరాగాంధీ తీసుకువచ్చిన ఎమర్జెన్సీ, దాదాపు 21 నెలల పాటు కొనసాగి 1977 మార్చి 21 వరకు అమల్లో ఉందన్నారు. ఈ కాలంలో ఇందిరాగాంధీ తాను చేసిందే శాసనం లా ఉండేదని, నిజాలను నిర్భయంగా వెల్లడించే పత్రికల వారిని,సమాజ సేవకులను, తమకు ప్రతికూలంగా ఉండే నాయకులను, దేశభక్తులను, తాను చేసేది తప్పునివారించిన



అభ్యుదయ వాదులను,ప్రజాస్వామ్య వాదులను ఎందరినో నాటి ప్రభుత్వం నిరంకుశంగా జైల్లో పెట్టిందన్నారు.. నాటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ , నిరంకుష ప్రభుత్వం నిర్బంధాలను ఎదు రొడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ కు పాటుపడిన త్యాగమూర్తులను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో చీకటి రోజులు తీసుకువచ్చిన రాజ్యాంగాన్ని కలరాసిన కాంగ్రెస్ నేడు రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశానికి ముందు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన పలువురిని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. అనంతరం ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు జీవితం గడిపిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , కొమురవెల్లి సదానందం , జోగినిపల్లి సంపత్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు మాట్లాడారు. అనంతరం సమావేశం మందిరం నుండి కమాన్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రోగ్రాంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ , మాజీ మేయర్ డి. శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రోగ్రాం కన్వీనర్ కళ్లెం వాసుదేవ రెడ్డి, మాడ వెంకటరెడ్డి, సంపత్ రావు, రంగు భాస్కరాచారి, బొంతల కళ్యాణ్ చంద్ర, దుర్శెట్టి సంపత్, కటకం లోకేష్, మాజీ ఎంపీపీ వాసల రమేష్ , ఎడమ సత్యనారాయణ, జనపట్ల స్వామి, ప్రోగ్రాం కో కన్వీనర్ ఉప్పు రామకృష్ణ, దండు కొమరయ్య , కార్పొరేటర్ లు రాపర్తి విజయ, పెద్దపల్లి జితేందర్, అనూప్ , ప్రవీణ్, ఉప్పరపల్లి శీను , గాయత్రీ, సుధా వైష్ణవి, సునీత , గౌతమ్ రెడ్డి, నరసింహ రాజు , రతన్, జగదీశ్వర చారి , లక్ష్మారెడ్డి , సంతోష్ , శ్రీనివాస్, కుమార్, శేఖర్, ప్రవీణ్ , శ్రీనివాస్ రెడ్డి, శివ , హరికుమర్ గౌడ్, మల్లేశం , తిరుపతి రెడ్డి , కమలాకర్ రెడ్డి, రాజు , బాలు తదితరలు పాల్గొన్నారు.

# దేవుడి పై ఒట్టేసి అబద్ధాలు ఆడడం సిగ్గు చేటు

## - కౌశిక్ రెడ్డి ఒక జోకర్....- ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ప్రజల చేత ఎన్నుకోబడ్డ బాధ్యతగల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దేవుడిపై ఒట్టు వేసి అబద్దాలు ఆడడం సిగ్గుచేటైన విషయమని హుజురా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుందాగా మెదలాల్సింది పోయి జోకర్ లాగా ప్రవర్తిస్తూ తన స్థాయి దిగదార్చుకుం టున్నాడని అన్నారు. ఉద్యమ నాయకుడైన పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేశారని, ఆధారాలు చూపాలని ఎన్నిసార్లు చెప్పినా అదే అసత్యపు ఆరోపణలు చేస్తూ పబ్లిసిటీ చేసుకుంటున్నారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలను బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కౌశిక్ రెడ్డి గెలిచాడని, తన ప్రయోజనం కోసం కుటుంబాన్ని సైతం పనంగా పెట్టారని అన్నారు. దేవుడిపై ఒట్టు పెట్టి అబద్ధాలు చెప్పే స్థాయికి దిగజారితే అలాంటి వ్యక్తితో ఇక మాట్లాడడం ఆయన ఆరోపణలకు జవాబు చెప్పడం.... అవసరం లేదని... కౌశిక్ రెడ్డి ఎపిసోడ్ ముగిసిందని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి పెట్టి వాటి సాధన కోసం తాను కృషి చేస్తానని అన్నారు. నిజంగా హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కౌశిక్ రెడ్డి భావిస్తే మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామని ఆయన అన్నారు. కౌశిక్ రెడ్డి తమ వద్ద ఉద్యోగాలు ఇప్పిస్తామని.... డబ్బులు తీసుకున్నాడని... ఇప్పటికి ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డిలు ఆరోపించారు. అయినప్పటికీ వారి డబ్బులు ఇప్పటికీ కౌశిక్ రెడ్డి ఇవ్వకపోవడం, వాటికి సమాధానం చెప్పకపోవడం ఆయన వ్యక్తిత్వం తెలుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఎవరు కౌశిక్ రెడ్డిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. మంత్రి పొన్నంపై కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలకు ఇప్పటి వరకు ఆధారాలు చూపలేదని, కౌశిక్ రెడ్డి డబ్బులు తీసుకున్నాడని విలేకరుల ముందే బాధితులు చెప్పారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పద్మాకర్ రెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, నాయకులు పొనగంటి మల్లయ్య, నేరెళ్ల మహేందర్ గౌడ్, సారంగపాణి, పుష్పలత, సుశీల, రమేష్ గౌడ్, సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, మహేశ్వరి, రేణుక, దేశిని కోటి, తిప్పారపు సంపత్, శ్రీనివాస్, రాజు, అప్సర్, సజ్జు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహాశక్తి దేవాలయంలో వైభవంగా అంగారక సంకటహర చతుర్థి పూజలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున అంగారక సంకటహర చతుర్థి వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి వారి దివ్య ఆశీస్సులతో వేద పండితుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం చేపట్టిన గణపతి హెూమం, సాయంత్రం సంకటహరచతుర్థి వ్రతం, అభిషేక పూజలు, భజన కార్యక్రమాలు కన్నుల పండుగ సాగాయి. ఎంతో విశిష్టత కలిగిన అంగారక సంకటహర చతుర్థి వేడుక మహెూత్సవాన్ని దేవాలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించడంతో అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటికీలాడింది. ఈ సందర్భంగా వేదపండితులు అంగారక సంకటహర చతుర్థి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. దేవుళ్ళ అందరిలో వినాయకుడే ప్రథమ పూజలు అందుకుంటారని, ఏ శుభకార్యం మొదలు పెట్టాలన్న, ఏదైనా మంచి పని చేయాలన్నా ముందుగా గణేశుడినే పూజిస్తామని చెప్పారు. విఘ్నలన్ని తొలగించి మనం చేసే పనులన్నీ విజయవంతంగా పూర్తయ్యేలా వినాయకుడు ఆశీర్వదిస్తాడని చాలామంది విశ్వాసమన్నారు. ముఖ్యంగా సంకష్టహర చతుర్థికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. సంకట చతుర్థి అనేది ప్రతి చంద్ర మాసంలో వచ్చే వినాయకుడి ఉత్సమని, తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి నెలలో పౌర్ణమి తిథి తర్వాత వచ్చే చవితి రోజున చతుర్థి వస్తుందని, ఈ చతుర్థి మంగళవారం నాడు వస్తే దానిని అంగారక సంకటహర చతుర్థి అంటారని తెలిపారు. అంగారకి సంకటహర చతుర్థి అన్ని సంకటహర చతుర్థి రోజుల్లో అత్యంత ముఖ్యమైందన్నారు. సంకష్టహర చతుర్థి వంటి పవిత్రమైన రోజున ఉపవాసం ఉండటంవల్ల వినాయకుని అనుగ్రహం లభిస్తుందని చాలామంది నమ్ముతారని, అంతేకాకుండా తమ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిస్తాడని, కోరిన కోరికలన్నీ నెరవేరుస్తాడని చాలామంది విశ్వాసం, అందుకే ఈ రోజున ఉపవాసం ఈ సందర్భంగా భక్తులకు సంకష్ట విశిష్టతను వేద పండితులు వివరించారు. అనంతరం రాత్రి చంద్రోదయం తరువాత భక్తులకు ఆలయ నిర్వాహకులు దేవాలయం వద్ద అన్నప్రసాద వితరణ చేశారు.



# ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ లోని కరీంనగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో భూ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఎంఈవోలు, ఐకెపి సీసీలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేను అప్రమత్తంగా నిర్వహించాలని పేర్కొన్నారు. క్షేత్రం స్థాయిలోకి వెళ్లి వ్యవసాయ భూములకు సంబంధించిన వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేలో భాగంగా రాష్ట్రంలో ఐదు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేశారని, ఇందులో కరీంనగర్ జిల్లా ఉందని తెలిపారు. వ్యవసాయ భూముల్లో వ్యవసాయం చేస్తున్నారా.. నిర్మాణాలు ఉన్నాయా.. ప్లాటింగ్ చేశారా.. లేదా.. అన్ని వివరాలపై సమగ్రంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా విహరించాలని సూచించారు. కరీంనగర్ రూరల్ మండలంలో ల్యాండ్ యుటిలైజేషన్ సర్వేను 4-5 రోజుల్లో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏమైనా అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. సర్వే కి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీ ఓ జగన్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

# ముగిసిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చిలుక రవీందర్,ఎంఈఓ ఏ.వేణు కుమార్,మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు, జడ్పి హై స్కూల్ హెచ్ ఎం. వి. రాజిరెడ్డి ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు అధిక సంఖ్యలో స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపిక కావాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కె. కృష్ణ,ఫిజికల్ డైరెక్టర్ లు ఎం. చంద్రశేఖర్,ఆర్. రాజ్ కుమార్,బి. రాజ్ కుమార్,ఈ. స్నేహలత,ఎన్. స్వప్న పాల్గొన్నారు.



# ముగిసిన స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ పోటీలు

**సూర్య, హుజురాబాద్**

స్పోర్ట్స్ స్కూల్ లో నాలుగవ తరగతి లో ప్రవేశం కోసం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన పోటీలు మంగళవారం ముగిసినట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. సోమ, మంగళవారాల్లో నాలుగో తరగతి ప్రవేశం కోసం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన బాల, బాలికలు ఈనెల 27న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొనాలని ఆయన సూచించారు. కాగా క్రీడా పాఠశాల ప్రవేశం కోసం కృషి చేసిన పీడీలు, పీఈటీలను శాలువాలతో ఘనంగా ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి పిడి సొల్లు సారయ్య, ప్రవీణ్ కుమార్, చిరుత శ్రీనివాస్, కే. రేణుక, పిఈటిలు వేముల రవి కుమార్, భాగ్యలక్ష్మి, సొల్లు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

**సూర్య, జమ్మికుంట**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అక్రమాలను నిరూపిస్తామని చెల్పూర్ హనుమాన్ టెంపుల్ లో దేవుడిపై ప్రమాణం చేసేందుకు దేశిని కోటి ఆధ్వర్యంలో కొత్తపల్లిలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా కాంగ్రెస్ నేతలు బయలుదేరి వెళ్లారు. కాగా జమ్మికుంట పోలీసులు వారిని అడ్డుకొని అదుపులో తీసుకున్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, ఆర్మాల వీరేశలింగం, పొనగంటి మల్లన్న, నేరెళ్ల మహేందర్, బాలసాని రమేష్, కౌన్సిలర్ బొంగుని వీరన్న, పొన్నగంటి రాము, దేశిని సదానందం, పెద్ది కుమార్, సదానందం, ఉడుత వెంకటేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రామచంద్రం, దేవరాజ్, అజయ్, సునీల్, ఖలీల్, సురేష్ ఉన్నారు.





ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 26 జూన్ 2024




## వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై ముఖ్యమంత్రితో చర్చించండి.

### - కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి సిపిఐ నాయకుల వినతిపత్రం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి చొరవ చూపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే,తెలంగాణ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లాల్ బహుతా చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్లలోని పవర్ లూమ్ వస్త్రపరిశ్రమ గత,ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా గతంలో ఎన్నడు లేని విధంగా పూర్తి సంక్షోభంలోకి కూరుకుపోయిందని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న సుమారు 30 వేల కుటుంబాలకు ఉపాధి లేక ఈ మధ్యకాలంలోనే సుమారు 11 మంది



కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమంది కార్మికులు ఆత్మహత్యలకు గురైనా ఇప్పటివరకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గాని, చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గాని ఆత్మహత్యలపై స్పందించకపోవడం, ఆత్మహత్యలు చేసుకున్నవారి కుటుంబాలను పరామర్శించకపోవడం శోచనీయమని అన్నారు. సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ విషయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు చేపట్టి సత్వర పరిష్కారం చూపించకపోతే గతంలో మాదిరిగా మళ్లీ ఆత్మహత్యలు పునరావృత్తం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్న ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,గత ప్రభుత్వం ఇవ్వాల్సిన బతుకమ్మ చీరల పూర్తి బకాయిలు చెల్లించాలని, గతంలో మాదిరిగా 50 శాతం విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుల వినతి పత్రం పట్ల ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సానుకూలంగా స్పందించారు త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సిరిసిల్ల పవర్ లోన్ పరిశ్రమ సంక్షోభాన్ని నివారించే దిశగా కృషి చేస్తానని కూనంనేని హామీ ఇచ్చినట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కమిటీ సభ్యులు మంద సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు..! ఘనంగా సన్మానం..!!

**- భాజపా రాష్ట్ర లీగల్ సెల్ యువమోర్చా కన్వీనర్ : రాజ్ కుమార్**

**- కేంద్ర గనుల శాఖ మంత్రి :గంగాపురం కిషన్ రెడ్డి**

**- కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి : బండి సంజయ్ కుమార్**

**సూర్య, వేములవాడ**

కేంద్ర గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లను వేర్వేరుగా మంగళవారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ యువమోర్చా కన్వీనర్, బిజెపి నాయకులు రేగుల రాజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మంత్రులతో కాసేపు ముచ్చటించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, అధికార ప్రతినిధి వెంకట్ గౌడ్, బిజెపి నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన BRS పార్టీ జిల్లా అధ్యక్షుడు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో ముది గొండ నరేష్( 35) వైపని కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకోగా,మృతుని కుటుం బాన్ని పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజన్న, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, తంగళ్ళపల్లి ఎంపీటీసి కోడి అంతయ్య, సీనియర్ నాయకులు పడిగల రాజు, తాటికొండ చందు తదితరులు పాల్గొన్నారు.

## నేత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**సూర్య తంగళ్లపల్లి**



టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీకి చెందిన నేత కార్మికుడు ముది గొండ నరేష్ (35) పనిలేక ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకోగా, మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్ 5000 రూ.లు ఆర్థిక సహాయం అందించారు.అలాగే తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు శ్రీగాద మైసయ్య 2000 రూ.లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత కార్మికులు అందరూ మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని తెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తామని చెప్పారు.వీరి వెంట స్థానిక నాయకులు గడ్డం మధుకర్ (చోటు), గుంటుక మహేష్, మామిడాల శ్రీనివాస్, ధ్యావనపల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఇది కదా....ఆది నిరాడంబరానికి నిదర్శనం

**-సాదాసీదా ఎమ్మెల్యే గా...ప్రజలతో అనునిత్యం**

**-స్వయంగా సమస్యలు తెలుసుకొని.... సత్వరమే పరిష్కారం**

**- ద్విచక్ర వాహనంపై పట్టణంలో ఆది పర్యటన**

**- హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి కనికరపు రాకేష్ ద్విచక్ర వాహనంపై పట్టణంలో పర్యటించారు. ఒక ఎమ్మెల్యే హెూదాలో ఉండి కూడా సాదాసీదాగా హంగూ ఆర్భాటాలు లేకుండా పర్యటించడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఒకడిగా సామాన్యుడిగా, నిరాడంబరుడుగా ఉంటూ ప్రజల్లో అనునిత్యం తిరుగుతూ సమస్యలు తెలుసుకొని తీర్చేందుకు కృషి చేస్తున్నారని, ఇది ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరాడంబరానికి నిదర్శనమని ప్రజలు ముచ్చటించుకోవడం కొసమెరుపు.

## కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తక్షణమే మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో డిఐఈఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం ముందు టిఆర్ఎస్వి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంటర్ కాలేజీలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యా ప్తంగా ఎక్కడి నుంచో విద్యార్థులు కళాశాలకు రావడం జరుగుతుందని, దాదాపు మూడు వారాలు గడుస్తున్నా మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థిని, విద్యార్థులని వారికి సన్న బియ్యం తో మధ్యాహ్న భోజన అమ లు చేయాలని డిఐఈఓ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల కు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, లేనియెడల బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు ఒగ్గు అరవింద్, వెంకటేష్,నవీన్,నరేష్,తిరుపతి, భాను విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ చేపట్టినడిఎస్పి నాగేంద్ర చారి..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు డిఎస్పి విచారణ చేపట్టారు. ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో వ్యవసాయ భూమి వద్ద దారి విషయంలో కోరేపు లక్ష్మణ్ పబ్బల భూమయ్య గొడవపడ్డారు. కోరేపు లక్ష్మన్ ను భూమయ్య కులం పేరుతో దూషించారని బోయినపల్లి పోలీస్ స్టేషన్లో పబ్బల భూమయ్య పై ఫిర్యాదు చేశారు. మంగళవారం వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి సాక్షులను విచారించారు. ఆయన వెంట ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య ,సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను కలిసిన సిపిఐ నేతలు.

**సూర్య, ఇల్లంతకుంట**



కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ను కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి లను కరీంనగర్ లో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మంద సుదర్శన్, యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొగురం. రమేష్, జిల్లా అధ్యక్షులు కాల్వ సురేష్ యాదవ్,లు కలిసి రాష్ట్ర రాజధాని లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ అంశాలతో పాటు, సామాజిక సమస్యలపై చర్చించడం జరిగిందని మంద సుదర్శన్ తెలిపారు.

## ఆంజనేయస్వామి,పోచమ్మ తల్లికి జలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సకాలంలో వర్షాలు కురవాలని 36 వ వార్డు ప్రజలు ఆంజనేయస్వామి మరియు పోచమ్మ దేవతకు జలాభిషేకం నిర్వహించారు. వర్షాకాలం ప్రారం భమై పక్షం రోజులు గడుస్తున్న సకాలంలో వర్షాలు పడకపోవడంతో సిరి సిల్ల మున్సిపల్ పరిధిలోని 36 వ వార్డు వెంకంపేట ప్రజలు అవార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ,పోచమ్మ తల్లి లకు జలాభిషేకం నిర్వహించారు.మహిళలు నెత్తిన నీళ్ల బిందెలు తీసుకొని పురవీ ధుల గుండా ఊరేగుతూ దేవాలయాలకు చేరుకొని దేవతామూర్తుల విగ్రహా లపై జలాభిషేకం చేపట్టారు. సకాలంలో వర్షాలు కురవాలని నాట్లు వేసే సమయం ప్రారంభమైనందున సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య, బొల్లి అంబదాస్, అంబాల మల్లేశం,మహిళా సోదరీమణులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు .గ్రామంలోని మాల సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఇంటింటికి బోనాలు తీసి గ్రామదేవత పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయాన్నే మహిళలంతా భక్తిశ్రద్ధలతో ఉపవాస వ్రతాన్ని ప్రారంభించిన అనంతరం బోనం తయారుచేసి,డప్పు చప్పుల మధ్య బోనం నెత్తిన పెట్టుకొని బైండ్ల కళాకారుల ఆట,పాటలతో పోచమ్మ గుడికి ఊరేగింపుగా తరలివెళ్లి బోనాలు సమర్పించారు.లోక కళ్యాణర్థం జరిగే బోనాల పండుగను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

**- సినీనటి మంచు లక్ష్మి - ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి.. మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు మీ వెంటే మేముంటాం.. అని టీచ్ ఫర్ చేంజ్ వ్యవస్థాపక చైర్ పర్సన్, మేనేజింగ్ ట్రస్టీ సినీనటి మంచు లక్ష్మి పేర్కొన్నారు. పేద విద్యార్థులకు చేయూత అందించాలని ఉద్దేశంతోనే కరీంనగర్ జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవ వల్లనే కరీంనగర్ జిల్లాలో ఎంపిక చేసుకున్నామని పేర్కొన్నారు. నా కూతురు చదువుకునే పాఠశాలలో ఏమైతే పాఠాలు చెబుతారో స్మార్ట్ క్లాస్ రూమ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలనే ఉద్దేశంతో చేయూతనందిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని అనునిత్యం ఫాలో అవుతానని తెలిపారు. మంచి ఐఏఎస్ అధికారి అని, యాదాద్రి లో పని చేసే సమయంలో అక్కడ 50 పాఠశాలలను అభివృద్ధి



చేశామని వివరించారు. కరీంనగర్ జిల్లాలో కూడా 20 పాఠశాలలను ఎంపిక చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, కష్టపడితే మనల్ని ఆపేవారు ఎవరూ ఉండరని తెలిపారు. కాసేపు విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు దీటుగా విద్యానందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్మార్ట్ క్లాస్ రూమ్ ను విద్యార్థులు సద్వినియం చేసుకొని చక్కని ఫలితాలు సాధించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ లోని కోతి రాంపూర్ (పోచంపల్లి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషను మరవ వద్దని, ఇంగ్లీష్ తో పాటు ఇతర భాషలకు కూడా నేర్చుకోవాలని సూచించారు. టీచ్ ఫర్ చేంజ్ కార్యక్రమం కింద సినీ నటి మంచు లక్ష్మి స్మార్ట్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు చేతనందించడం మరిచిపోలేమని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ డీఈఓ జనార్దన్ రావు, స్థానిక కార్పొరేటర్ మర్రి భావన, ప్లానింగ్ అధికారి అబ్దుల్ బరి, టీచ్ ఫర్ చేంజ్ సి ఓఓ ఆయుబ్, హెచ్ఎంలు సంపత్రావు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీమ్స్ భరోసా

**-మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయండి. - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు,బాలికల భద్రతకు షీ టీమ్స్ భరోసానిస్తున్నాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాలో షీ టీమ్స్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు మహిళలు బాలబాలికలు మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలని,పోలీసులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. 2024 సంవత్సరంలో గడిచిన ఆరు నెలల వ్యవధిలో జిల్లాలో మహిళలను వేధిస్తున్న వారిపై 24 కేసులు,ఈవ్ టీజింగ్ కు పాల్పడ్డ వారిపై 18 కేసులు నమోదు చేయడం ద్వారా జిల్లాలో ఉన్న మహిళల,విద్యార్థినిలకు జిల్లా షీ టీమ్ అండగా నిలిచిందని ఆయన అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్ లతోపాటు మహిళలు పని చేస్తున్న ప్రదేశాల్లో,బస్టాండ్ ఇలాంటి ప్రాంతల్లో నిరంతరం నిఘా కొనసాగిస్తూ ఆకతాయిలకు అడ్డుకట్ట వేస్తున్నాయని వెల్లడించారు. మహిళలకు, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై ఇప్పటివరకు 360 సదస్సుల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్న ఎస్పీ, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతాయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425కు గాని డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.





# జవాబు చెప్పడానికి నేను వచ్చా...

**- మంత్రిగారు మీరు వచ్చి జవాబు చెప్పండి - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ చేసిన సవాల్ కు నేను జవాబు చెప్పడానికి నేను వచ్చా... కానీ మీరే పోలీసులను పంపించి అరెస్ట్ చేపిస్తున్నారు... అంటే మీరు తప్పు ఒప్పుకున్నట్లే కదా అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు చెల్పూర్ హనుమాన్ టెంపుల్ వద్దకు వస్తుండగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని దాదాపు 200 మంది పోలీసులు వీణవంక ఇంటి దగ్గర హౌస్ అరెస్ట్ చేసి గృహ నిర్బంధంలో ఉంచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు అవినీతిని నిరూపించమని సవాలు విసురుతారు.. మళ్ళీ వారే పోలీసులను పంపి అరెస్ట్ చేయించుతారు ఇదేనా కాంగ్రెస్ నేతల తీరు..? ప్రభుత్వం మీదే కదా....? పోలీసు యంత్రాంగం మీ కనుసన్నల్లోనే నడుస్తోంది



కదా.....? ఇప్పటి కైనా నా సవాల్ కు సిద్ధం కండి....! నేను ఒక్కడినే వస్తాను.. కార్యకర్తలు కూడా నా వెంట రారు..... నన్ను విడిచి పెట్టండి..... నేను చెల్పూర్ హనుమాన్ దేవాలయం వద్దకు రావడానికి సిద్ధంగా ఉన్నాను.....మీ పోలీసులకు చెప్పండి.. దమ్ముంటే నన్ను అనుమతించండని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. నేను గతంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కేసిఆర్ చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమని అప్పటి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కి విసిరితే రాలేదు.. మేము హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో కూర్చొని చాలా సేపు వేచి చూశాము... సవాల్ అంటే అది.... నా సవాల్ ఎప్పుడైనా ఆ విధంగానే ఉంటుందని పేర్కొన్నారు. అయిన ఈరోజు దేవుడి సాక్షిగా మీరు చేసిన సవాలుకు నా నిజాయితీ నిరూపించుకునేందుకు నేను తడి బట్టలతో ప్రమాణం చేస్తున్న.. నేను ఎక్కడ కూడా ఒక అవినీతి చేయలేదు.. చేసే అవుసరం నాకు లేదు.. చెయ్యను కూడా...... అని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను నేను సవాల్ చేస్తున్న..... రేపు 12 గంటలకు హైదరాబాద్ లోని అపోలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ కి వచ్చి నా సవాల్ ని స్వీకరించి.... నీ నిజాయితీ నిరూపించుకో.. ఒకవేళ నువ్వు రాకపోతే నువ్వు అన్ని స్కామ్ లు చేసినట్లే.. అక్రమంగా నువ్వు వేల కోట్ల రూపాయలు దోచుకున్నావని ఒప్పుకున్నట్టే..... ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరాటే ఆత్మరక్షణ క్రీడగా ఖ్యాతి గడించినదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు పొందినదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలకు చెందిన 2 విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే మరియు కుంగ్స్ చాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాలు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో (జూన్ 9) కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే మరియు కుంగ్ఫూ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ.రితిక, 5వ తరగతి, అండర్ 12, కటా విభాగంలో బంగారు పతకం, వెపన్ విభాగంలో రజత పతకం సాధించినదని చెప్పారు. అదేవిధంగా ఎ. సిరిసహస్ర, 8వ తరగతి, అండర్ 14 బాలికల విభాగంలో, వెపన్ అంశంలో కాంస్య పతకం, కటా విభాగంలో బంగారు పతకం సాధించడం కరీంనగర్ జిల్లాకే గర్వకరాణమని , ఇతర క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తి అని చెప్పారు. బంగారు పతకాలు సాధించడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు.

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో గత రెండు రోజుల క్రితం మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి (అత్యాచారం) ఘటనలో నేరస్థుడైన సింగు గంగ నర్సయ్య, (59)సం.లు అనునతడిని అరెస్టు చేసినట్లు జగిత్యాల రూరల్ సీఐ వై.కృష్ణారెడ్డి తెలిపారు.అనంతరం నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సి. ఐ. తెలిపారు.

## నేత కార్మికుని ఆత్మహత్య

**సూర్య తంగళ్ళపల్లి**



టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో పవర్ లూమ్ వైపని కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం స్థానికులు వెల్లడించిన ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన ముదిగొండ నరేష్ (35) పవర్ లూమ్ వైపని కార్మికుడిగా పని చేస్తున్నాడు.గత కొద్ది రోజుల నుండి వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉండడంతో ఎలాంటి పని దొరకక, జీతం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో నైలాన్ పట్టితో గోడకు ఉన్న ఇనుప చువ్వకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు ఒక్కొక్కరికి రూ 5000 జరిమాన

**సూర్య జగిత్యాల**

పాత కక్షల నేపథ్యంలో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ 5000 జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ మంగళవారం తీర్పు చెప్పారు. మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంపేటకు చెందిన ధనరేకుల రాజేందర్ ను ఇదే గ్రామానికి చెందిన జెల్ల రమేష్, అతని తమ్ముడు జెల్ల మహేష్ లు 2020 మే 19 రోజు కత్తితో పొడిచి చంపారు. మృతుని బార్య దనరేకుల హరిణి ఫిర్యాదు మేరకు మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు లో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ సదాకర్, సిఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్ నిందితుల కి శిక్ష పడడం కొరకు కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించాలి

**- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**- జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఆపదలో ఉన్న బాధితులు డయల్ 100 కి చేసే కాల్స్ కి విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణమే స్పందించాలనీ, సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఎస్పీ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య



పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచిం చారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకో వాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కు వగా ప్రమాదాలు జరుగుతున్నాయనీ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డిఎస్పి రఘు చందర్ , టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ , సిబ్బంది ఉన్నారు.

## ఉపముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ను మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రజా భవన్ లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలి శారు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో రామగుండం పట్టణంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. మూసివేత దశకు చేరుకున్న రామగుండం బి-థర్మల్ స్టేషన్ స్థానంలో నూతనంగా 800 మెగావాట్ల విద్యుత్తు పవర్ ప్లాంట్ చేయాలని రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి త్వరలోనే నూతన పవర్ ప్రాజెక్ట్ విషయంపై స్పష్టతను తెలియజేయడంతో పాటు తీపి కబురు అందిస్తామని చెప్పడంతో రాజ్ ఠాకూర్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఆసరా పింఛన్లు లను వెంటనే విడుదల చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, గీత, చేనేత కార్మికులకు ప్రతి నెల ఇవ్వాల్సిన పింఛన్లు లను వెంటనే విడుదల చేయాలని బీ. ఆర్. ఎస్ నాయకులు గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగాని అనిల్ గౌడ్, తాటికొండ శంకర్, నీలం శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ లు ఒక పత్రిక ప్రకటనలో కోరారు. ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికీ 7 నెలలు గడుస్తున్న ఇంతవరకు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. ఆసరా పింఛన్ పెంపుదల చేయడం వీలు కాకపోయినా గత ప్రభుత్వం చెల్లించిన విధంగా పాత పద్ధతిలో నైనా ఆసరా పింఛన్లు లను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త పింఛన్లు లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, రైతు రుణమాఫీ ప్రకటన చేసిన విధంగా ఎలాంటి నియమ నిబంధన లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. హామీల ప్రకటనలతో పాలాభిషేకాలు కాకుండా హామీలు పరిష్కరించిన తర్వాత ప్రజల మనసులు గెలుచుకోవాలని సూచించారు. పక్క పార్టీలపై దృష్టి తగ్గించి ప్రజా పరిపాలన పై దృష్టి సారించి, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచిల ఏర్పాటు

**- సీఐ విజ్ఞాన్ రావు ఔదార్యం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన సిఐ విజ్ఞాన్ రావు తన తండ్రి జ్ఞాపకార్థం కోనరావుపేట మండల కేంద్రంలో 25 సిమెంట్ బెంచీలను ఏర్పాటుచేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. సిఐ విజ్ఞాన్ రావు తండ్రి పాత్కాల రామయ్య జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రధాన కూడల్లలో బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ విజ్ఞాన్ రావు ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## రైతులకు రైతు భరోసా స్కీం పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మండలం గుండారం గ్రామంలోని రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు రైతు భరోసా స్కీం పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ లు అవగాహన కల్పించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి రాబోవు రైతు భరోసా స్కీం యొక్క మార్గదర్శకాలు ఏ విధంగా అమలు చేస్తే రైతులకు ఉపయోగ కరంగా ఉంటుందో ,రైతుల అభిప్రాయాలు సేకరించి వారి సూచనలు , సలహాలను అందచేశారు. ఈ పథకం లో మీరు చెప్పే ఆమోదయోగమైనవి విషయాలు ఈ పథకం లో చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్నికల్ జె. కాంతరావు, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ (కమాన్ పూర్ మరియు ఇంచార్జ్ రామగిరి మండలం) , మంథని వ్యవసాయ అధికారి భూక్యా మోహన్, ముత్తారం వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మరియు సమస్త వ్యవసాయ విస్తరణ అధికారులు మంథని డివిజన్ నుంచి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆది పరామర్శ

**- ఎడ్ల మహేష్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎడ్ల చంద్రశేఖర్(బుజ్జన్న) సోదరుడు ఎడ్ల మహేష్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,మృతుని భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, అంబటి చందు,తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి సభ్యుడైన గుమ్లపూర్ గ్రామానికి చెందిన సందవేని కొమురయ్య ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులకు సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి సొసైటీ తరపున 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘం రైతు సంక్షేమం తో పాటు రైతు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కొన్న తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బత్తుల లక్ష్మీనారాయణ , సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో ఇసుక మాఫియా రౌడీయిజం

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలములో ఇసుకాసురుల రౌడీయిజం రోజు రోజుకి మితిమిరిపోతున్నాయి.సోమవారం నామపూర్ చెరువు కట్టపై అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ని కానిస్టేబుల్ పట్టుకుని వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులో పడ్డ ఘటన మండలం లోని నామపూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి అక్రమ ఇసుకని తరలిస్తున్నారనే విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ సత్యనారాయణ వెంటనే అక్కడికి వెళ్లి అక్రమ ఇసుకని తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకుని దానిపై కానిస్టేబుల్ సత్యనారాయణ కూర్చొని స్టేషన్ కి తరలిస్తున్న తరుణంలో నామపూర్ చెరువు కట్టపై వస్తుండగా డ్రైవర్ తప్పిదం తో ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులో బోల్తా కొట్టింది. డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకోగా, పక్కన కూర్చున్న కానిస్టేబుల్ మాత్రం ట్రాక్టర్ పైనే ఉండటం తో ట్రాక్టర్ కట్ట మీది నుండి చెరువులో పడడం కానిస్టేబుల్ సత్యనారాయణ కి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం కానిస్టేబుల్ ని హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించారు.డ్రైవర్ పరారీ లో ఉన్నట్లు తెలుస్తుంది.



## న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యుల ధర్నా

**సూర్య, హుజురాబాద్**

నా భార్య అఖిల ఆత్మహత్యకు కారణమైన ముగ్గురిని శిక్షించాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిల కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భర్త మోతే జలంధర్ మాట్లాడుతూ... హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ లో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో నా భార్య అఖిల పై పుట్టపాక ఉమా గుంపుల తిరుమల గుంపుల రాజకుమారులు వచ్చి నాగరాజుతో అక్రమ సంబంధాలు అంటగట్టి దూషించారని, గాయపరిచారని అన్నారు. దీంతో అవమానాన్ని తట్టుకోలేక నా భార్య బావిలో పడి ఆత్మహత్య చేసుకుందని ఆయన అన్నారు. ఆమె ఆత్మహత్యకు కారకులైన ముగ్గురిని కఠినంగా చట్టప్రకారం శిక్షించాలని ఆయన కోరారు. పోలీసులు నచ్చజెప్పడంతో వారు ధర్నా విరమించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక రీచ్ ల గురించి మాట్లాడే నైతిక హక్కు పుట్ట మధు కు లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇసుక రీచ్ ల గురించి మాట్లాడే నైతిక హక్కు జెడ్పి చైర్మన్ పుట్ట మధు కు లేదని కమాన్పుర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో పండించే ప్రతి గింజపై శ్రీధర్ బాబు పేరు ఉంటుందని, ఈ ప్రాంత రైతాంగం కోసం శ్రీపాద ఎల్లంపల్లి ని గుండారం 2 టీఎంసీ ని, అదే విధంగా శుక్రవారం పేట రిజర్వాయర్ ని తీసుకొచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన కుటుంబం దుద్దిళ్ల కుటుంబం అని, మారుమూల ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఇంటర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఐటిఐలు, పాలిటెక్నిక్ లకు, జేఎన్టీయూలు, హార్టికల్చర్ కృషి విజ్ఞాన కేంద్రాలు తీసుకొచ్చింది కేవలం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాత్రమే అని అన్నారు. ఇప్పటికైనా పుట్ట మధు ప్రవర్తనను మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడగోని కర్నూల్, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఖమ్మం ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వం ఎంత కాలం మనుగడ కొనసాగిస్తాదో వేచి చూడాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశంలో సొంతంగా అధికారం చేపడతామని ప్రగల్భాలు పలికిన బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, పార్లమెంటు లో తగిన సంఖ్యా బలం లేకపోవడంతో ఎన్డీఏ కూటమిలోని సభ్యుల బలంతో బిజెపి అధికారం చేపట్టిందని ఇతరుల పై ఆధారపడి నరేంద్ర మోడీ ఎన్డీయే ప్రభుత్వం ఎంత కాలం మనుగడ కొనసాగిస్తుందో వేచి చూడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.కరీంనగర్ లో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాంబశివరావు పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రధాన సమస్య విభజన సమయ ంలో నాడు యూపీఏ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని అనంతరం కేంద్రంలో ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా అటు ఆంధ్రప్రదేశ్ కు ఇటు తెలంగ ాణకు తీరని అన్యాయం చేసిందని, విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం బుక్ ఫ్యాక్టరీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లాంటి హామీలు అమలు చేయలేదని అటు ఆంధ్రప్రదేశ్లో పోలవరం ప్రాజెక్టు విషయంలో గానీ రాజధాని విషయంలో గాని కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలవడానికి బీఆర్ఎస్ ఓట్లు కొన్నిచోట్ల బిజెపికి ట్రాన్స్ఫర్ అవ్వడం మూలంగా గెలిచారు తప్ప సొంతంగా గెలవలేదని మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ ఓట్లు బిజెపికి ట్రాన్స్ఫర్ కాలేదని అన్నారు తెలం గాణలో గెలిచిన 8 మంది పార్లమెంట్ సభ్యులు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉంటే విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని బండి సంజయ్,కిషన్ రెడ్డి లాంటివారు హామీల అమలుకు కేంద్రంపై ధైర్యంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నిధులు,హక్కులు విభజన హామీలు అడగాలని హితువు పలికారు.సింగరేణికి జన్మతః వచ్చిన హక్కు అని ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని సింగరేణి ని నిర్వీర్యం చేయడానికి వేలం పాటకు ఎందుకు పిలుస్తున్నారని, సింగరేణి ఆధ్వర్యంలో నే నడవాలని నాడు బ్రిటిష్ పాలనలోనే ఒప్పందం జరిగిందని గుర్తు చేశారు సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం లేదని మోడీ అబద్ధాలు చెబుతున్నాడని తెలంగాణ ప్రాంతానికి చెందిన కిషన్ రెడ్డి చెప్పడని కొంత సాత్వికుడని అనుకున్నాం కానీ అవే అబద్ధాల మాటలు కిషన్ రెడ్డి కూడా చెప్పడం దుర్మార్గమని అన్నారు. నీట్ పరీక్షకు సంబంధించి లక్షలాదిమంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని గతంలో తెలంగాణలో పేపర్ లీకేజీ అయితే ఆందోళన చేసిన బిజెపి నేడు అదే బిజెపి ప్రభుత్వ హయాంలో నీటి పేపర్ కుంభకోణం జరిగితే ఎందుకు ఆందోళన చేయడం లేదు.దీనికి బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి రాజీనామా చేయకపోయినా పరవాలేదు కానీ కనీసం కేంద్ర విద్యా శాఖ మంత్రి చేతనైనా రాజీనామా చేపించాలని, ఇక నుండైనా ఏ పరీక్ష నిర్వహించిన పారదర్శకంగా జరగాలని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని సాంబశివరావు హెచ్చరించారు.ేకంద్రంలో బీజేపీ కి సపోర్ట్ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఇది పరీక్ష కాలమని రాజధానిపై పోలవరంపై కేంద్రంపై ఒత్తిడి తెస్తారని అక్కడి ప్రజలు ఎదురుచూ స్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని,రెండు తెలుగు రాష్ట్రాల విభజన హామీల అమలుపై కేంద్రాన్ని నిలదీయాల్సిందేనని సాంబశివరావు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గూడెం లక్ష్మీ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపెల్లి రాజు తదిరులు పాల్గొన్నారు.



## రోడ్డెక్కిన సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు

**-పనులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం**

**-ఠాణా కు చేరిన లొల్లి**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు చెందిన రావ ుగుండం ఏరియా-1 సివిల్ కాంట్ర ాక్టర్ల మధ్య గత కొంతకా లంగా జరుగుతున్న ఆధిపత్య పోరు కాస్త మంగళవారం రోడ్డెక్కడంతో ఇదేమి అరాచకం అంటూ ప్రజలు ప్రశ్నించడం కనిపించింది. వివరాల్లోకి వెళితే ఇక్కడి సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు గత కొంతకాలంగా యాజమాన్యం నిర్వహించే టెండర్లను వారికి అనుకూలంగా మలుచుకొని సిండికేట్ అయ్యి పనులు ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇట్టి సిండికేట్ ను వ్యతిరేకిస్తూ కొంతమంది కాంట్రాక్టర్లు నేరుగా టెండర్లలో పాల్గొని పనులు దక్కించుకోగా వారిని భయభ్రాంతులకు చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా భూక్య రాజు అనే సివిల్ కాంట్రాక్టర్ తనకు కేటాయించిన సిసి రోడ్డు పనులను పట్టణంలోని ఐబీ కాలనీలో చేపడుతున్న సమయంలో సిండికేటుకు చెందిన కొంతమంది కాంట్రాక్టర్లు అక్కడికి చేరుకొని గొడవ చేశారు. అంతేకాకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సూపర్వైజర్ మహేష్, కూలీలను తిడుతూ పనిముట్ల ను లాక్కొని పనులు బంద్ చేయాలంటూ హుకుం జారీ చేయడంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి స్థానికుల్లో నెలకొంది. భయానక వాతావరణాన్ని సృష్టించిన సిండికేట్ కాంట్రాక్టర్ల తీరు గమనించి వెంటనే సూపర్వైజర్ పోలీసులకు సమాచారం అందించడంతో ఈ గొడవ పోలీస్ స్టేషన్ కు చేరింది.

## ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



2 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని హాస్పిటల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ (%ఖ జజ% ) ఆధ్వర్యంలో 11.30 గంటల వరకు పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ ధర్నా చేయడం జరిగింది.అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో వారం గడిస్తే వేతనాలు రాక మూడు నెలలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు స్కూల్స్ ఫీజులు, బుక్స్, యూనిఫామ్ ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేకపోతే ఓనర్ లు వెళ్ళిపోంటున్నారని తెలిపారు. ఇతర కిరాణ సరుకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తక్షణమే పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ 542 పడకల ఉంటే 332పడకలకు మాత్రమే బిల్లు రావడం ఏంటో అర్థం కావడం లేదని దీనికి కారకులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే కార్మికుల వేతనాల బడ్జెట్ ను వచ్చే విధంగా చర్యలు తీసుకోవలని సూపర్డెంట్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.తక్షణమే కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాం.లేదంటే కరీంనగర్ జిల్లా కలెక్టరెట్ ముట్టడి చేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, ఉపాధ్యక్షులు కళావతి, యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినేత మరియు హాస్పటల్ పనిచేసే శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు 100 మంది పాల్గొన్నారు.

## భాజపా జిల్లాధ్యక్షులు రామకృష్ణ కు సిరిగిరి శ్రీరాములు పరామర్శ

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన భాజపా జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయి ఇంటికి వచ్చిన నేపథ్యంలో మంగళవారం రాజన్న ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి,పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## నేడు న్యాయవాదులకు ఉచిత మెగా వైద్య శిబిరం

**- ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో....**

**- బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు : గుడిసె సదానందం**

**02 సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో నేటి బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫార్ఛ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ (కరీంనగర్) వారి సౌజన్యంతో ఆసుపత్రి దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని,ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో గుండె స్కానింగ్ (2డి -ఈకో పరీక్ష),బి.పి,ఈసీజీ,షుగర్ వంటి పరీక్షలను ఉచితంగా చేస్తారని,ఈ ఉచిత మెగా హెల్త్ వైద్య శిబిరాన్ని బార్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒకరూ,కుటుంబ సభ్యులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం వెల్లడించారు.






## నేడే విద్యాసంస్థల బందు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఈనెల 26 బుధవారం రోజున రాష్ట్రవ్యాప్త పాఠశాలల బందును విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ కోరారు.మంగళవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలలు లక్షల ఫీజులు దండుకుంటున్న వైనన్ని పట్టించుకోకా ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు ులుపుకుంటుంద న్నారు.అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు,కార్పోరేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ,ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 26న పాఠశాల బంద్ కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్న్ సెక్రటరీ శివసాయి,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ లోపెల్లి రాజు రావు,ఎలాగందుల శ్రీనివాస్,కాసారపు నితిన్,అనిల్,గౌతమ్,సాయి, పవన్,జగన్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న బుక్స్ సీజ్ చేయాలి...

**- ట్రినిటి విద్యాసంస్థల ముందు నిరసన**

**సూర్య- పెద్దపల్లి టౌన్**



జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ట్రినిటీ విద్యాసంస్థల యాజ మాన్యం ట్రినిటీ విద్యా సంస్థ పేరుతో విద్యాసంస్థల పేరుతో అమ్ముతున్న బుక్ స్టాల్ సీజ్ చేయాలని బుక్ స్టాల్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థ పేరును బుక్స్ పై ప్రింట్ చేసి ఇష్టాను సారంగా 5000 నుంచి పదివేల బిల్ వేసి నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారని డీఈవో, ఎంఈఓ లకు ఫిర్యాదు చేసినప్పటికీ మాకు సంబం ధం లేదని చెప్పడం లో అంతర్యం ఏంటని అన్నారు. ట్రినిటీ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న డీఈవో ,ఎంఈఓ లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా మా బుక్ స్టాల్ లోనే బుక్స్ కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి రక్తాన్ని తాగుతున్న విద్యాసంస్థల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని అలాగే బుక్ స్టాల్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధార్థ, నవీన్,రోషన్, నితిన్, ధరన్,రాజు పాల్గొన్నారు.

# కోటా ఐఎన్టీయూసీకి నీ సేవలు చాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఐఎన్టీయూసీ ఆర్జీ -3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ని ఆ పదవి నుంచి తొలగించాలని మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంట్రాక్టర్ పొన్నం అంజయ్య గౌడ్ మంత్రి శ్రీధర్ బాబుకు ఆ యూనియన్ ముఖ్య నేతలకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం సెంటినరీ కాలనీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నా చెల్లెలు పొన్నం యశోద 29 ఏండ్ల కిందట చనిపోగా, తన భర్త ఇంకొక పెళ్లి చేసుకోవడం జరిగిందని, గత 29 ఏండ్లుగా నా చెల్లె కుమారుడైన పొన్నం శ్రీకాంత్ ని మేన మామ అయిన నేను పెంచి పోషించే బాధ్యతని తీసుకోవడం జరిగిందని అంజయ్య గౌడ్ తెలిపారు. తనకు అల్లుడైన శ్రీకాంత్ ను వృద్ధిలోకి రావడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ ఆర్జీ-3 లో కాంట్రాక్ట్ వర్కర్ గా పని చేస్తూనే ఓ దినపత్రికలో రిపోర్టర్ గా జీవనం సాగిస్తుండగా ఈ క్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లో ఆర్జీ-3 కి సంబంధించిన కోట రవీందర్ రెడ్డి అనే ఐఎన్టీయూసీ నాయకుడి స్వంత నిర్ణయాల ద్వారా చేస్తున్న తప్పిదాలని పత్రికలో రాసాడని నా అల్లుడి పైన



నిందలు వేసాడు. ప్రతి రోజు దురుసుగా ప్రవర్తిస్తూ అనరాని మాటలు అంటూ నలుగురిలో హేళన చేసి మాట్లాడుతూ బూతులు తిట్టేవాడు. చాలా రోజులు మానసికంగా కృంగిపోయే విధంగా క్షోభకు గురి చేయడం వలన నా అల్లుడు శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. కోట రవీందర్ రెడ్డి అనే వ్యక్తి తన చావు కారణమని సూసైడ్ నోట్ లో రాసి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అట్టి వ్యక్తి పైన, మరి కొందరు వ్యక్తుల పైన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కోట రవీందర్ రెడ్డి ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా అర్జీ-3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. నా యొక్క అల్లుడి మృతికి కారకుడైన కోట రవీందర్ రెడ్డిని ఒక బాధ్యతాయుతమైన పదవిలో నలుగురికి మేలు చేసే వ్యక్తులు ఉండాల్సిన పదవిలో ఒక వ్యక్తి ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తి ఉండటం,సమాజంలో వ్యక్తులను గౌరవించే విధంగా లేనందున అతనిని అట్టి పదవి నుండి తొలగించి అల్లుడికి ఆత్మ శాంతి చేకూరే విధంగా ఆ యూనియన్ నుంచి కోట రవీందర్ రెడ్డి ని తొలగించి మాకు న్యాయం చేయగలరని కోరారు.



## గ్రామాల అభివృద్ధికి మిగిలిన నిధుల పంపకంపై సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య ఆధ్వర్యంలో ఎంపీటీసీల సమావేశం జరిగింది. మరో 10 రోజులలో పదవుల కాలపరిమితి పూర్తి అవుతున్న క్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో నిల్వ ఉన్న నిధుల పై సమీక్ష వాటిని అభివృద్ధికి కేటాయించడానికి సమావేశం నిర్వహించారు. 2021-22 లో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.25 లక్షలు, 2022-23 లో మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.23 లక్షలు నిల్వ ఉన్నాయి. వీటిని త్వరలో మండల సమావేశం ఏర్పాటు చేసి నిధులను గ్రామాల అభివృద్ధికి పంపిణీ చేసే విషయంపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కాపారబోయిన శ్రీదేవి భాస్కర్, ఎంపీడీవో బి.శైలజ రాణి, సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, మిషన్ భగీరథ ఏఈ మద్రి శృతి, ఎంపీటీసీలు ధర్మల రాజ సంపత్, కామ శ్రీనివాస్, చిందం మహేష్, ఎండి.ఇబ్రహీం,మారగోని కరుణా కుమారస్వామి, ఉమ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీలు రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీలు రద్దు చేయాలని పర్సనల్ డిజిఎం ముప్పిడి రవీందర్ రెడ్డి కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతి పత్రం అందచేశారు. ప్రధానంగా ఒక రోజు కాంట్రాక్టు కార్మికుడు డ్యూటీ కి రాకపోతే రూ.500/- చేసిన వేతనం నుండి రికవరీ చేయటం జరుగుతున్నదని, చట్టబద్ధంగా ఈ కార్మికులకు లీవులు, పండుగ మాస్టర్లు, ఎనిమిది గంటల తర్వాత పని చేస్తే ఓటి డబల్ మాస్టర్ ఇచ్చే చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యం ఈ కార్మికులకు ఒక్కరోజు రాకపోతే 500 రికవరీ చేయడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందు అశోక్, రాష్ట్ర నాయకులు పులిపాక రమేష్, కార్మికులు శ్రీనివాస్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యత శిక్షణ పొందిన కార్మికులకు స్టైపెడ్ ఖాతాలో జమ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

వృత్తి నైపుణ్యత శిక్షణ పూర్తి చేసుకున్న కార్మికులకు వెంటనే వారికి రావాల్సిన స్టైపెడ్ డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ నైపుణ్యత శిక్షణ న్యాక్ సంస్థ 2023 జూన్ నెలలో ఏర్పాటు చేశారని, అందులో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వృత్తి నైపుణ్యత శిక్షణ 15 రోజులు పూర్తి చేశారన్నారు. శిక్షణ పొందిన కార్మికులకు శిక్షణ కాలంలో ప్రతి కార్మికునికి 300 రూపాయల స్టైప%శీ%డ్ ఇవ్వడంతో పాటు శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంవత్సరం గడిచిన కానీ ఇప్పటివరకు శిక్షణ పొందిన కార్మికుల బ్యాంక్ అకౌంట్ లలో ఒక రూపాయి కూడా జమ కాలేదని, సర్టిఫికెట్ కూడా జారీ చేయలేదని అన్నారు.న్యాక్ అధికారులను అడిగితే రేపు...మాపు అంటూ కాలయాపన చేస్తూ నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఒక రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మరో రంగంలో శిక్షణ ఇస్తూ వారికి కావలసిన శిక్షణ కాలపరిమితి పూర్తి చేసుకుని చేతులు దులుపుకొని వెళ్లిపోవడం జరుగ ౹తుందన్నారు. అలా శిక్షణ ఇచ్చిన అధికారిపై పై అధికారులు చర్యలు తీసు కోవాలని స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన కార్మి కులు భూమయ్య, తిరుమల్ ,రాజేశం, ప్రశాంత్, నిర్మల ,లక్ష్మీ ప్రసన్న, రాజే శ్వరి, స్వరూప, లావణ్య, రాజమణి ,తిరుమల, తదితర కార్మికులు పాల్గొన్నారు.





## అక్రమ లే-అవుట్ రిజిస్ట్రేషన్లను ఆపండి

**- సహకరించిన ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు తీసుకోండి**

**- కలెక్టర్ కీ బుధవారం పేట గ్రామస్థుల వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని సివిల్ కోర్టులో కేసు నడుస్తున్న బుధవారం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే.నెం: 4/6 లో గల 0.19 గుంటల భూమిని అక్రమంగా వెంచర్ వేసి, విక్రయాలు జరుపుటకు సహకరించిన రామగిరి ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో బుధవారంపేట గ్రామ ప్రజలు మూకుమ్మడిగా జిల్లా కలెక్టర్ శ్రీహర్ష కీ వినతి పత్రం అందజేశారు. బుధవారం పేట గ్రామ పంచాయతీలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు డి.టి.సి.పి. లే-అవుట్ అప్రూవల్ లేకుండా వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేసి రియల్ ఎస్టేట్ పేరుతో ఇష్టానుసారంగా ఆ భూమిని ఫ్లాట్స్ గా విభజించి అధిక ధరలకు విక్రయిస్తూ గ్రామ పంచాయితికి చేస్తున్న నష్టం గురించి ఈనెల 10న ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కీ ఫిర్యాదు చేసిన, ఎం.పి.ఓ. అండదండలతో సదరు వెంచర్ అక్రమణదారులు మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 6 గురికి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన సదరు భూమిపై 2017 సంవత్సరంలో మంథనిలో సివిల్ కోర్టులో సి.ఎన్.ఆర్.నెం. సిసి0000319/2017 లో కేసు నడుస్తున్న అక్రమార్కులు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి సహకారంతో విక్రయాలు జరిపినట్లు పేర్కొన్నారు. అక్రమ వ్యక్తులు ఏర్పాటు చేసిన వ్యక్తులపై అందరూ సహకరించిన అధికారిపై, గ్రామ పంచాయతీ నష్టం చేకూర్చిన పంచాయతీ కార్యదర్శి పై తగిన తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష కీ వినతిపత్రం అందజేశారు.

## స్ఫూర్తి అవార్డుకు ఎంపికైన సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్.

**-నేడు మంత్రి శ్రీధర్ బాబు చే అవార్డు ప్రధానం.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ స్ఫూర్తి అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాసనసభ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు వసుంధర విజ్ఞాన మండలి వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అవార్డుల సభ అధ్యక్షుడు మధుకర్ వైద్యుల తెలిపారు. కాగా జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో ఉండి ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉండి వార్తలు రాయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ఆయనను స్ఫూర్తి అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావుకి బైకు ర్యాలీతో స్వాగతం పలికిన సిపిఐ నగరపార్టీ శ్రేణులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంగళవారం రోజున కొత్తగూడెం శాసన సభ్యులు కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా ఆయనకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బైపాస్ నుండి పార్టీ కార్యాలయం వరకు బైకులతో ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకడంజరిగిందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు.మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ పెద్ద ఎత్తున కార్యకర్తలు నినదించారు. కార్యకర్తలతో ఎమ్మెల్యేబైక్ నడిపి ఉత్సాహ పరిచారు. ఈ బైక్ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పొన్నగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లమ్మ, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ నలువాల సదానందం, బ్రాహ్మణపల్లి యుగంధర్, సాయి వేణి రాజమల్లు, కాల్వ శ్రీనివాస్, కాల్వ కొమురయ్య, పులగొర్ల కుమార్, మల్లేశం, సంపత్,సదయ్య పాల్గొన్నారు.

## కౌశిక్ పద్ధతి మార్చుకో... నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

**- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కౌశిక్ పద్ధతి మార్చుకో. .వాస్త వాలు తెలుసు కోకుండా నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పలు వురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ మార్కెట్ చైర్మన్ గా ఎంపీగా నేడు రాష్ట్ర మంత్రిగా ఎదిగి బలహీన వర్గాల బిడ్డగా వారి అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి, పొన్నం ప్రభాకర్ ,సమాజంలో బడుగు బలహీన వర్గాల నాయకులు ఎదుగుతుంటే బిఆర్ఎస్ నేతలు చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు.రామగుండం ఫ్లైయాష్ తరలింపు పై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తున్నాడు.వ్యక్తిగత కక్షతో మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధమైన ఆరోపణలు చేయడం పట్ల పాడి కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. మా మంత్రి పొన్నం ప్రభాకర్ పైన గాని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన గాని నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, తగిన రీతిలో తిరిగి సమాధానం చెప్పే తీరుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పొన్నం మధు, మాజీ కార్పొరేటర్ పడిషెట్టి భూమయ్య, నగర కాంగ్రెస్ ఎస్.టి సెల్ అధ్యక్షులు కుర్ర పోషయ్య, కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్, అనీల్, అమెర్, గంగుల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.